# సంక్రాంతి సందడి

- ఉమ్మడి జిల్లాలో వైభవంగా భోగి పండుగ
- ఇళ్ల ముందు ముత్యాల ముగ్గులు
- సందడి చేసిన గంగిరెద్దులు, హరిదాసులు
- పతంగులు ఎగురవేసిన చిన్నారులు, పెద్దలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ఉమ్మడి వరంగల్ జిల్లా లో సంక్రాంతి పండుగ సందడి నెలకొంది. పట్టణాలు, వివిధ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చిన వారితో పల్లెలు కళకళలాడుతున్నాయి. సోమవారం భోగి పర్వదినాన్ని ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. భోగి మంటలు వేసి పాటలు, కోలాటాలతో ఉత్సాహంగా గడిపారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా మహిళలు, యువతులు ఉదయమే లేచి ఇళ్ల ముందు వివిధ రంగులతో పండుగ ప్రాశస్త్యాన్ని తెలిపేలా ముత్యాల ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. గొబ్బెమ్మలు, నవ ధాన్యాలతో అందంగా అలంకరించారు. ఘుమఘుమలాడే పలు రకాల పిండి వంటలను తయారుచేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు ఆకట్టుకున్నాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా ఇళ్లపైన, ఖాళీ ప్రదేశాలు, పంట పొలాల్లో పతంగులు ఎగురవేస్తూ సంబురంగా గడిపారు. వివిధ రంగులు, ఆకృతుల్లో గాలిపటాలు ఆకాశంలో హరివిల్లులా దర్శనమిచ్చాయి. కాగా, బుధవారం సంక్రాంతి, గురువారం కనుమ పండుగలు జరుపుకునేందుకు ప్రజలు సర్వం సిద్ధం చేసుకున్నారు.





జనగామలోని కాకతీయ కాలనీలో ఇంటి ఎదుట అందమైన ముగ్గు వేస్తున్న మహిళలు

### అందరం కలిసి పండగ చేసుకుంటం..

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో కబడ్డీ, క్రికెట్‌తో పాటు ముగ్గుల పోటీలు నిర్వహిస్తాం. నేను కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్నా. సంక్రాంతి వచ్చిందంటే మా ఊరి యువకులమంతా కలుసుకుం టాం. మాది వ్యవసాయ కుటుంబం. కనుమ రోజు పొలం వద్ద అందరం కలిసి పశువుల పండుగ చేసుకుంటాం. అక్కడే భోజనాలు చేస్తాం.

– దాసరి రాజేశ్, నర్సింహులపేట



హైదరాబాద్ నుంచి బైక్‌పై నర్సింహులపేటకు వస్తున్న యువత

# పల్లెలకు పండుగ కళ

- పట్టణాల నుంచి సొంతూళ్లకు జనం
- ఊరూరా సంక్రాంతి సంబురం

నర్సింహులపేట, జనవరి 14 : సంక్రాంతి పండుగ వేళ పట్టణాల నుంచి సొంతూళ్లకు వచ్చిన వారితో పల్లెలు కళకళలాడుతున్నాయి. ఉద్యోగం, ఇతర పనుల కోసం హైదరాబాద్ సహా పలు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు మూడు రోజుల నుంచి బస్సులు, కార్లు, బైక్‌లపై గ్రామాల బాట పట్టడంతో దారులన్నీ కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి జిల్లాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రైళ్లు, బస్సులు రద్దీ ఎక్కువగా ఉండడంతో యువకులు ద్విచక్ర వాహనాలపై సంబురంగా ఊళ్లకు చేరుకున్నారు. ఏడాదికి ఒక రోజు కుటుంబ సభ్యులందరం కలిసేందుకు ఉత్సాహంగా వచ్చి.. ఇంటిల్లిపాది సంతోషంగా గడుపుతున్నారు. అంతేగాక చిన్ననాటి స్నేహితులు, ఇరుగుపొరుగుతో పంటపొలాల్లో కలియదిరిగి ఆటపాటల్లో మునిగితేలారు.



బోనాలతో ఆలయానికి వస్తున్న శివసత్తులు

# మమ్మేలు మల్లన్నా..

**భక్తులతో పోటెత్తిన ఐనవోలు**

ఐనవోలు, జనవరి 13 : జానపదుల జాతరగా పేరొందిన ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మమ్మేలు మల్లన్నా అంటూ స్వామిని వేడుకున్నారు. భోగి పండుగ పెద్ద ఎత్తున ప్రజలు రావడంతో ఆలయం పోటెత్తింది. శివసత్తు ల పూనకాలు, డప్పు చప్పుళ్లు, పట్నాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. కోరిన కోర్కెలు తీర్చిన కోరమీసాల మల్లికార్జున స్వామికి కోడెను కట్టి, ప ట్నాలు వేసి, గండ దీపం వెలిగించి, పెద్ద శావ తీసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే తాకిడి పెరగడంతో స్వామిని దర్శించుకోవడానికి దాదాపు మూడు గంటలు పట్టింది. భక్తులు పడమర వైపున ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించా రు. భక్తులకు ఇబ్బందులు కలుగకుం డా ఆలయ, పోలీసు అధికారులు ఏ ర్పాట్లు చేశారు. ఐలోని మల్లన్నను స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూ పాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ మేయర్ సుధారా ణి, ఎర్రబెల్లి స్వర్ణ దర్శించుకున్నారు. కాగా, మంగళవా రం సంక్రాంతి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, రాత్రి పెద్ద బండి, ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, ముల్కలగూడెం, పెరుమాండ్లగూడెం గ్రామాల ప్రభ బండ్లు తిరిగే కార్యక్రమం నిర్వహిస్తారు.



ఐనవోలులో పెద్దశావ తీస్తున్న భక్తులు




మిగతా ప్రకటనల కొరకు 12వ పేజీ చూడండి..














































